సబ్బితం సర్పంచ్, ఉప సర్పంచ్‌పై సస్పెన్షన్ వేటు

పెద్దపల్లి, జనవరి11: పెద్దపల్లి మండలం సబ్బితం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీవో చంద్రమౌళి గురువారం తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగిందని గ్రామానికి చెందిన కందుల అశోక్ చేసిన ఫిర్యాదుపై ఎంపీవో విచారణ జరిపి సమర్పించిన నివేదిక ఆధారంగా సర్పంచ్ సీహెచ్ సదయ్య, ఉప సర్పంచ్ మాదాసి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని, అలాగే అప్పటి పంచాయతీ కార్యదర్శులు బీ సతీష్, కే శ్రీనివాస్‌కు చార్జ్ మెమోలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

సుల్తానాబాద్‌రూరల్,జనవరి11:మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ ఆరు, పదో తరగతుల్లో అడ్మిషన్స్ కోసం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆరువ రఘునాథ్ గురువారం తెలిపారు. పరీక్ష ఏప్రిల్ 7న 6వ తరగతి వారికి ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందన్నారు.

ఈజీఎస్ ప్రజావేదిక

ఓదెల, జనవరి 11: ఓదెల మండల పరిషత్‌లో ఉపాధి హామీ పనులపై గురువారం ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలోని 22గ్రామాల్లో జరిగిన పనులపై తనిఖీ చేపట్టారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు రూ. 4,43,64,652 కోట్ల పనులు జరిగాయి. ఇందులో రూ.1,84,090 రికవరికీ ఆదేశాలు ఇచ్చారు. డీఆర్‌డీఓ శ్రీధర్, ఎంపీపీ కునారపు రేణుకాదేవి, డీవీఓ పంజాల కొమురయ్యగౌడ్, అసిస్టెంట్ డీవీఓ గణేశ్, ఎస్ఆర్ రమేశ్, ఏపీవో రమేశ్, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్ఏఈ జిన్నా సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 11: సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లే వారు పోలీసుల సూచనలు, జాగ్రత్తలు పాటించాలని రామగుండం పోలీసు కమిషనర్ రెమో రాజేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ పూట ఊరికి వెళ్లేవారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చోరీల నియంత్రణకు పోలీసుల తరపున అన్ని చర్యలు చేపట్టామని, స్వీయ రక్షణకు ఇంట్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని పేర్కొన్నారు. ఊరికి వెళ్లినప్పుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరిగా సమాచారం అందించాలని కోరారు. ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు, బంగారు అభరణాలు ఉంచకుండా బ్యాంకు లాకర్‌లో దాచుకోవాలని సీపీ సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుములముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ అయిన కంద్రకోట ఇజరెయిల్, S/o కంద్రకోట ఎసేబు శ్రీ మాదాడి ప్రభాకర్ రెడ్డి, S/o రాఘవ రెడ్డి, గారి వద్ద ఇంటి నెంబర్. H.No 1-35/1, 484 చ॥గ॥లు, హద్దులు:-తూర్పు: దారి, పడమర: మాదాడి ప్రభాకర్ రెడ్డి గారి భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దారి, సూరయ్యపల్లి గ్రామం, యందు విక్రయ అగ్రిమెంటు చేయించుకొనియున్నారు దానికి గాను బయానగా కొన్ని రూపాయలు ఈ రోజున చెల్లించినారు. మిగిలిన రూపాయలు నేటికి 60 రోజులలోగా చెల్లించి సదరు ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. కావున సదరు లావాదేవిల పై ఎవరికైన ఎటువంటి అభ్యంతరము ఉన్నచో వారు తగు సాక్ష్యదారలతో క్రింద తెలుపబడిన అడ్రసుకు 7 రోజులలోగా సంప్రదించగలరు తదుపరి ఎటువంటి ఆక్షేపణలు చెల్లనేరవు.

Dt 10.01.2024 మంథని

Sd/- K.V.L.N.HARI BABU
Advocate
Manthani Cell:90142222255

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, MARGAM BHAVANI, W/o RAKESH, Age: 28, Occ: Business, H.No. 2-1-105/3/C, SHANTHINAGAR, PEDDAPALLI (Dist) Situated at Raghavapur Village, Gramapanchayath Raghavapur, Mandal Parishad Peddapally, Zilla Parishad Peddapally within Registration District Kaimnagar, and Sub District Peddapally, All that part and parcel of Open place Sy. No. 1102/4/1 to extent of 847.00 Sq.yards equal to 708.17 Sq. Metrs, is Boundd by, లో కల ఈ హద్దులు.
తూర్పు : Open place of Kanaparthi Jyothi
పడమర : 30 Feet wide Road
ఉత్తరం : Open place of Margam Rakesh
దక్షిణం : 30 Feet wide Road
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

బిల్డింగ్ అమ్మబడును

★కరీంనగర్‌లోని కొత్త యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ సెల్: 9848034203.
NTK-317328

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, GANGADHARI LAXMI, W/o RAMESH, Age: 46, Occ: Business, H.No. 2-51, JAYYARAM Vil: PALAKURTHY Dist. PEDDAPALLI జయ్యారం గ్రామము (కోడ్ నెంబరు 2007028) యందలి ఆర్.సి.సి కప్పు గల ఇల్లు నెంబరు 2-51, (గ్రామ కంఠంలోని ఇల్లు) విస్తీర్ణము 484.00 చదరపు గజములు, సరియగు 404.68 చదరపు మీటర్లు గల స్థలములో (15) సంవత్సరము క్రితం నిర్మించబడిన 676.00 చదరపు అడుగుల ఆర్.సి.సి కప్పు గల ఇంటికి ప్లాను జతపరిచిన ప్రకారము హద్దులు:
తూర్పు : 10 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
పడమర : 10 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
ఉత్తరం : 12 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
దక్షిణం : గాలి పర్వతాలు గారి ఇల్లు
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, KANAPARTHI JYOTHI, W/o KANAPARTHI ANIL, Age: 33, Occ: Business, H.No. 4-2-140/6/D/2, TEACHERS COLONY, PEDDAPALLI, Situated at Raghavapur village Gramapanchayath Raghavapur, Mandal Parishad Peddapalli, Zilla Parishad Peddapalli, within Registration Dist Karimnagar, and Sub District Peddapally, All that part and parcel of Open place Sy.No. 1102/4, to an extent of 1573.00 Sq. Yards equal to 1315.18 Sq. Metrs is Bounded by లో కల ఈ హద్దులు.
తూర్పు : Open place of others
పడమర :Open place of Margam Bhavani
ఉత్తరం : :Open place of Margam Rakesh
దక్షిణం : 30 Feet wide Road
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి, కరీంనగర్. సెల్: 9849331558

జడ్పీ చైర్మన్‌పై అవిశ్వాసానికి చెక్

- జడ్పీటీసీలతో మాట్లాడిన మాజీ మంత్రి కొప్పుల
- జడ్పీ చైర్మన్‌తో సహా ఐదుగురు హాజరు
- మొత్తం జడ్పీటీసీలు 13 మంది
- అవిశ్వాసానికి 9 మంది అవసరం
- చైర్మన్ వైపు ఇప్పటికే 5 జడ్పీటీసీలు
- తప్పుదోవ పట్టించారని క్యాంపులోని జడ్పీటీసీల ఆరోపణ

జడ్పీటీసీలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి జనవరి 11(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌పై అవిశ్వాస యత్నానికి చెక్ పడ్డది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ అధిష్టానం మాజీ మంత్రి కొప్పులను రంగంలోకి దించింది. గురువారం కొప్పుల కరీంనగర్‌లోని తన నివాసానికి అందుబాటులో ఉన్న జడ్పీటీసీలను పిలిచి మాట్లాడారు. జడ్పీ చైర్మన్ మధూకర్‌తో పాటు ఓదెల, ధర్మారం, మంథని, అంతర్గాం జడ్పీటీసీలు గంట రాములు, పూస్కూరి పద్మజాజితేందర్‌రావు, తగరం సుమలతా శంకర్ లాల్, ఆముల నారాయణ హాజరయ్యారు. వీరు తమకు అవిశ్వాసం పెట్టే ఆలోచన లేదని, కొందరు తప్పుడు సమాచారమిచ్చి పక్కదోవ పట్టిస్తున్నారని తెలిపారు. అయితే కొప్పుల ఈశ్వర్ మిగిలిన జడ్పీటీసీలను ఫోన్‌లో సంప్రదించారు. అందులో ముగ్గురు స్పందిస్తూ' తాము అవిశ్వాస నోటీసులు ఇచ్చేందుకు వెళ్లమని..రేపు వచ్చి కలుస్తాం' అని స్పష్టం చేశారు. కాగా, పెద్దపల్లి జిల్లా పరిషత్‌లో 13 మంది జడ్పీటీసీలు ఉండగా..అవిశ్వాసం తీర్మాన నోటీసులు ఇచ్చేందుకు 9 మంది అవసరం కాగా ఐదుగురు పుట్ట మధు వెంటే ఉన్నారు. దీంతో అవిశ్వాసానికి అవకాశంలేదు. మిగిలినవారు కూడా అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉన్నారు. అసలు అవిశ్వాసానికి సారథ్యం వహిస్తున్న జడ్పీటీసీయే తనకేం తెలియదని సన్నిహితులతో అంటున్నట్లు చెబుతుండడం కొస మెరుపు. ఇదిలా ఉండగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పై అవిశ్వాస తీర్మానానికి ఏమైనా నోటీసులు ఇచ్చారా? అని వివరణ కోరగా ఇప్పటివరకు అలాంటిదేమీ లేదని జడ్పీ సీఈవో శ్రీనివాస్ తెలిపారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు

పెద్దపల్లి కమాన్: 'గాయత్రీ'లో హరిదాసులకు బియ్యం పోస్తున్న విద్యార్థినులు

పెద్దపల్లి కమాన్: ట్రినిటీలో ముగ్గులను తిలకిస్తున్నమున్సిపల్ చైర్‌పర్సన్

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్, జనవరి 11 : పెద్దపల్లి ట్రినిటీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ముగ్గులలో పోటీల్లో మహిళలు పాల్గొని వివిధ రకాల ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి హాజరై ముగ్గులను తిలకించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. గాయత్రీ విద్యానికేతన్‌లో బొమ్మల కొలువు ఏర్పాటు చేయగా పిల్లలు ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులు ఆనందం తో కేరింతలు కొడుతూ గాలిపటాలు ఎగురవేశారు. హరిదాసు వేషధారణలో కట్టిపడేశారు. విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి పాల్గొన్నారు. పెద్దబొంకూర్‌లోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు వేసిన రంగవ ల్లులు చూపరులను కట్టిపడేశారు. విజేతలకు ప్రిన్సి పాల్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు. అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్ ఉన్నారు.

విశ్వభారతిలో

జ్యోతినగర్, జనవరి 11: ఎన్టీపీసీ, రామగుండంలోని విశ్వభారతి విద్యాసంస్థల్లో గురువారం ముందస్తు సంక్రాతి సంబురాలు జరిగాయి. విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో బొమ్మలు కొలువు, ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఇక్కడ విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరిగౌడ్, నవోదయ పాఠశాల హెచ్ఎం తిరుపతిగౌడ్, సెయింట్ జోసెఫ్ హెచ్ఎం నోయల్ జోసెఫ్, ఆశాలత, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, ఉన్నారు.

మంథనిలో..

మంథని/ మంథని రూరల్, జనవరి 11: మంథని పట్టణంతో పాటు మండలంలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాం తి వేడుకలు నిర్వహించారు. పిల్లలకు భోగి పండ్లు పోయడంతో పాటు గాలిపటాలతో సందడి చేశారు. పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేశారు.

ఓదెల, జనవరి 11: ఇందుర్తి యూపీఎస్ పాఠశాలలో ముందుస్తు సంక్రాంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దుల వేషధారణతో ఆకట్టుకున్నారు. హెచ్ఎం జెట్టి రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముత్తారం, జనవరి 11: మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఎస్‌వో కమల పండగ విశిష్టతను వివరించారు. ఇక్కడ ఉపాధ్యాయులు సునీత, మల్లేశ్వరీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

ధర్మారం,జనవరి11: ధర్మారం మోడల్ పాఠశాలలో విద్యార్థినులకు గురువారం రంగవల్లుల పోటీలను నిర్వహించారు. బాలికలు తీరొక్క ముగ్గులు వేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మన్నె దీన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

జ్యోతినగర్ : బొమ్మల కొలువులో హరిదాసు వేషధరణలో విద్యార్థులు,

పెద్దపల్లి రూరల్ : మదర్‌థెరిస్సాలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్

మంత్రిని కలిసిన టీటీసీడీఏ మెంబర్లు

మంత్రి రాజనర్సింహను సన్మానిస్తున్న టీటీసీడీఏ, ఫార్మసీ కౌన్సిల్ సభ్యులు

పెద్దపల్లి, జనవరి11: రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహను టీటీసీడీఏ, ఫార్మసీ కౌన్సిల్ మెంబర్లు ఎమ్మెల్యే విజయరమణారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫార్మసిస్టుల సమస్యలను టీటీసీడీఏ రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాస్ మంత్రికి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి అనుకూలంగా స్పందించారని తెలిపారు. టీటీసీడీఏ కౌన్సిల్ మెంబర్లు ఎం వినోద్, పీ రాజు, ఎన్ ప్రమోద్, వీ శ్రీకేశ్ ఉన్నారు.

వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం..

పెద్దపల్లి, జనవరి11: మహనీయుడు వడ్డే ఓబన్న జీవితం మనకు స్ఫూర్తి దాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ కొనియాడారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్‌తో కలిసి ఓబన్న జయంత్యుత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉన్నదన్నారు. శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ ఓబన్న చూపిన బాటలో మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. కాగా, మున్నూరు కాపు సంఘం నేత ఆకుల స్వామి వివేక్‌పటేల్ ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఇక్కడ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జే రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ , పీపీవో గంప రవీందర్, వడ్డెర సంఘం జిల్లా వైస్ చైర్మన్ కుంట పోశెట్టి, జిల్లా కార్యదర్శి వోళ్లపు బాలకృష్ణ, పట్టణ ప్రెసిడెంట్ కొట్టే సమ్మయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చండీయాగం

హోమం చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దంపతులు

గోదావరిఖని, జనవరి 11: గోదావరిఖని గాంధీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ తోపాటు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ కుటుంబ సమేతంగా క్యాంపు కార్యాలయంలో చండీయాగం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులతో పాటు ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

సమగ్రంగా నివేదికలు రూపొందించాలి

పెద్దపల్లి, జనవరి11: జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు సంబంధించి సమగ్ర సమాచారంతో నివేదికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు జేఅరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, పౌర సరఫరాల శాఖ, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, విద్య, రోడ్లు భవనాల శాఖలలో చేపట్టిన వివరాలను క్రోడీకరించి నివేదికలో పొందుపర్చాలన్నారు. ఆర్డీవోలు సీహెచ్ మధు మోహన్, హనుమానాయక్ పాల్గొన్నారు.

నచ్చిన రేటు ఇస్తేనే భూములు ఇస్తాం

ముత్తారం, జనవరి 11: గ్రీన్ ఫీల్డ్ హైవేలో పోతున్న భూములకు తమకు నచ్చిన రేటు ఇస్తేనే భూములు ఇస్తామని లక్కారం రైతులు తెలిపారు. లక్కారం గ్రామంలో రెవెన్యూ అధికారులు భూ నిర్వాసితులతో గురువారం సమావేశమయ్యారు. తమ భూములకు రూ. 70లక్షల నుంచి రూ. 80 లక్షలు ఇవ్వాలని రైతులు స్పష్టం చేశారు. రైతుల డిమాండ్లను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని అధికారులు తెలిపారు.నాయబ్ తహసీల్దార్ ఉదయ్ కుమార్, గిర్దావర్ శ్రీధర్, కూనారం సెక్షన్ అధికారి వాయుకుమార్, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, జంగ మోహన్ రెడ్డి, కుమారస్వామి, మాదాసి రమేశ్, ముత్తే రమేశ్ పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న ఖని సమ్మక్క-సారలమ్మ జాతర

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 11: గోదావరిఖని గోదావరి వంతెన వద్ద సమ్మక్క-సారలమ్మ జాతరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే నెల 21 నుంచి 24 వరకు జాతర నిర్వహించేందుకు సింగరేణి, మున్సిపల్, పోలీసు సిబ్బంది గురువారం గద్దెల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ సమ్మక్క-సారలమ్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాసరావు, రామగుండం తహసీల్దార్ కమారస్వామి, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, టూటౌన్ సీఐ సూరం వేణుగోపాల్, కమిటీ సభ్యులు మోహన్‌రెడ్డి, నగేశ్, ఈశ్వర్, ఆశాలు, లక్ష్మీనారాయణ, రాజమల్లు, తదితరులు ఉన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **22 జనవరి 2024**న మ. **12.30**గం. నుండి మ. **3.30**గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	జగిత్యాల	xxxxxxxxxxxxx5213	మల్యాల అరుణ	56745	28 డిసెంబర్ 23	14.5	14.2
2	కరీంనగర్	xxxxxxxxxxxx7518	మహమ్మద్ మొయిజుద్దీన్	58022	28 డిసెంబర్ 23	14.8	14.6
3	పెద్దపల్లి	xxxxxxxxxxx0347	గుమ్మడి హరీష్	51618	28 డిసెంబర్ 23	13.1	12.8
4	రామగుండం	xxxxxxxxxxxxx5247	జర్పుల రవీందర్	48916	25 అక్టోబర్ 23	13.07	12.8

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30**గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

20న జేఎన్‌టీయూలో సెమినార్

రామగిరి, జనవరి 11: స్థానిక జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మైనింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కోల్‌మైన్స్ భవిష్యత్‌పై ఈనెల 20న సెమినార్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అదే రోజు మైనింగ్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా స్టూడెంట్ చాప్టర్‌ను కూడా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం కళాశాల ఆవరణలో సెమినార్ బ్రోచర్‌ను విడుదల చేశారు. కో చైర్మన్‌గా సీహెచ్ ఎస్ఎన్ మూర్తి, కన్వీనర్లుగా దుర్గారావు, శ్రీనివాసులు, జగన్నాథ జెట్టి ఉన్నారు. కార్యక్రమంలో ఎలియాజర్, హిరణ్మయి, బాంధవి, పీడీ కృష్ణారెడ్డి, సాయిదీక్షిత్, అనూష, పవన్ కుమార్, రతిన్ విద్యార్థులు పాల్గొన్నారు

విజయమ్మ జయంతి

భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

కోల్‌సిటీ, జనవరి 11: కోరుకంటి విజయమ్మ జయంతి ని గోదావరిఖనిలో పలు చోట్ల నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం, శతాబ్ది ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన సతీమణి విజయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె జ్ఞాపకాలను మననం చేసుకుంటూ బాధపడ్డారు.ఆమె ఆశయ సాధన కోసం విజయమ్మ ఫౌండేషన్ స్థాపించి ఎంతోమంది మహిళలు, యువతులకు స్వయం ఉపాధి రంగంలో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందజేశానన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని గుర్తు చేశారు. అనంతరం 200 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ కళావతి, కోశాధికారి మనీషా, బంక రామస్వామి, గోపాల్ రావు పాల్గొన్నారు.

కార్మికుల పిల్లలకు చేయూత

చెక్కు అందజేస్తున్న జీఎం సూర్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 11: సింగరేణి కార్మికుల పిల్లల ఉన్నత విద్యకు యాజమాన్యం చేయూతనందిస్తున్నదని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అన్నారు. ఓసీపీ-3 ప్రాజెక్టులో ఈపీ ఆపరేటర్‌గా పని చేస్తున్న ముదాం సత్యనారాయణ కుమారుడు రాహుల్ ఇండోర్‌లో ఎంబీఏ (ఐఐఎం) చదువుకునేందుకు యాజమాన్యం రూ. 10లక్షల ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేసింది. ఇందులో భాగంగా గురువారం మొదటి విడుతగా రూ. 6.70 లక్షల చెక్కును కార్మికునికి అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి జిగురు రవీందర్, అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్, ఐఈడీ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడుత మొక్కల పంపిణీ ప్రారంభం

ప్రభావిత గ్రామాల సంక్షేమంలో భాగంగా రెండో విడుతగా గురువారం 10 వేల పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. పెంచికల్‌పేట, సింగిరెడ్డిపల్లి, చందనాపూర్, న్యూమారేడుపాక, అల్లూరు గ్రామాల్లో మరో 10వేల మొక్కల పంపిణీకి శ్రీకారం చుట్టామని జీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు జిగురు రవీందర్, కార్పొరేటర్ బాదే అంజలీదేవీ, డీజీఎం(ప) రాజేంద్రప్రసాద్, సివిల్ డీజీఎం ధనుంజయ్, ఐఈడీ మురళీకృష్ణ, పర్యావరణ అధికారి సురేశ్ బాబు, వేణుగోపాల్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

రామగిరి, జనవరి 11: సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు తెలిపారు. ఈమేరకు జీఎం కార్యాలయంలో గురువారం భద్రత, ఉత్పత్తి, రవాణాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో రెండు నెలలు మాత్రమే సమయం ఉందన్నారు. సమష్టిగా పని చేసి లక్ష్యాల సాధనకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్ ఎలీషా, ఎస్‌వో టూ జీఎం రఘుపతి, పీవో రాజేందర్, సేఫ్టీ ఆఫీసర్, వెంకటరమణ, ఎస్‌వో జైనులాబద్దీన్, డీజీఎం చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వరరావు, పద్మరాజు, పీఎం రవీందర్ రెడ్డి, ఇంజనీర్లు శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మంథని, జనవరి 11: మంథని మున్సిపల్ పరిధి కూచిరాజ్‌పల్లి శివారులోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై ఎస్ఐ రాణి గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ స్వప్న, టీచర్లు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీపై స్పష్టత ఇవ్వాలి

ఓదెల, జనవరి 11: గొర్రెల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఓయూ జేఏసీ నేత జక్కు మధుయాదవ్ కోరారు. కేసీఆర్ సర్కారు అమలు చేసిన ఈ పథకంపై ప్రస్తుత ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో యాదవులు అయోమయానికి గురవుతున్నట్లు పేర్కొన్నారు. గొర్రెలైనా ఇవ్వాలి లేదా డీడీలనైనా వాపస్ చేయాలని డిమాండ్ చేశారు.

అబ్బురపరిచిన టీఎల్ఎం మేళా

బోధన ఉపకరణాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ధర్మారం,జనవరి11: ధర్మారం మోడల్‌స్కూల్‌లో విద్యార్థుల పాఠశాలస్థాయి టీఎల్ఎం మేళా, సైన్స్ ఎగ్జిబిషన్స్ అబ్బుర పరిచాయి. పాఠశాల పిన్సిపాల్ మన్నె దీన, ఉపాధ్యాయుల సహకారంతో గురువారం విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు వాతావరణ కాలుష్యం, మానవ హక్కులు, లింగ బేధాలు, కాకతీయ రాజ వంశీయుల పాలన, జలాల వినియోగం, సోలార్ సిస్టం, భూగర్భ, ఓపెన్ కాస్ట్‌ల నమూనాలను ప్రదర్శించారు. ధర్మారం, నంది మేడారం జడ్పీ స్కూల్ విద్యార్థులు మేళాను సందర్శించారు. అలాగే సంక్రాంతి సంబురాల్లో భాగంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి.

గంగారం స్కూల్‌లో ఫుడ్ ఫెస్ట్

కాల్వశ్రీరాంపూర్,జనవరి11: గంగారం గవర్నమెంట్ పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు 35 రకాల వంటకాలను తయారు చేశారు. ఎంఈవో రాజయ్య, హెచ్ఎంలు శ్రీనివాస్, ముంజాల హరికృష్ణ వంటకాలను రుచి చూశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది సంతోష్‌కుమార్, మహేందర్, రవి, మాధవి, పద్మ, రజిత పాల్గొన్నారు.

శబరిమలలో మాస్కుల పంపిణీ

ధర్మారం,జనవరి11: కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ (కెనెడా) కొలుముల దామోదర్ శబరిమలలోని అయ్యప్ప స్వాములకు గురువారం రూ. లక్ష విలువైన మాస్కులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మాస్కులు కొని దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సభ్యులు, కటికెనపల్లి గ్రామానికి చెందిన ఆవుల మహేష్‌తో పంపించారు. ఫౌండేషన్ సభ్యులు శబరిమలలోని ఎరిమేలీలో, పంబ, చిన్న పాదం, సన్నిధాన ఆవరణలో అందజేశారు. దామోదర్‌కు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.